నవతెలంగాణ
మెదక్
1
ఆదివారం | 18 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

కారణజన్ముడు కేసీఆర్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, సిద్దిపేట ముద్దు బిడ్డ మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ నిండు నూరేళ్ల వర్ధిల్లాలని సర్వ మత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సిఎస్ఐ చర్చ్‌లో ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. బీఆర్ఎస్వీ నాయకులు పెరక మధు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ కనకరాజు, పాల సాయిరాం మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ తెచ్చిన మహా నాయకుడన్నారు. తెచ్చిన తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన మహా నేత అని అన్నారు. తెలంగాణ బాపు మన కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్స్, పార్టీ శ్రేణులు, యువత ,విద్యార్థి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ కోసం ఈకేవైసీ చేసుకోవాలి

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండలంలోని 7900 కుటుంబాలకు పిఎం కిసాన్ 15 విడతలుగా ఒక్కొక్క విడతకు రూ.2000 జమ అయ్యాయని 16వ విడత జమ కావటానికి ఈకేవైసీ, ఆధార్ సీడింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు తెలిపారు. మండలంలో ఇంకా 96 మంది రైతులు ఈకేవైసీ, 284 మంది రైతులు బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ సీడింగ్ చేసుకోలేదని తెలిపారు. దీనికోసం ఇప్పటికే గ్రామాల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, సీఎస్సి సిబ్బంది గ్రామాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తూ ఈకేవైసీ, ఆధార్ సీడింగ్ చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా శనివారం పీర్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న ఈ కేవైసీ, ఆధార్ సీడింగ్‌ను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ కార్యక్రమం 21వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. కావున మిగిలిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన పద్మ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా రెవెన్యూ అధికారిగా పద్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డీఆర్ఓగా విధులు నిర్వహించిన నగేష్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో పద్మ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మంత్రి దామోదర్‌ను కలిసిన నీలం మధు

- బీసీ గణన నిర్ణయంపై మంత్రికి ధన్యవాదాలు

నవతెలంగాణ-పటాన్ చెరు



రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన యువనేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ శనివారం రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహను సంగారెడ్డిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీలం మధు ముదిరాజ్ రాకతో పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడడంతో పాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో పార్టీ విజయానికి సహకరిస్తుందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నాయకులు, కార్యకర్తలతో ఐక్యమత్యంతో పని చేయాలని సూచించారు. మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాలకనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నీలం మధు వాగ్దానం చేశారు. మంత్రి సహకారంతో ప్రజా పాలనలో బాగస్వామినై ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు సేవ చేస్తానన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో బీసీ గణన చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, నారాయణరెడ్డి, అన్వర్ పటేల్, తిరుమల్ రెడ్డి, సుంకరబోయిన మహేష్, ప్రభు, మల్లేష్, వంశీ, ప్రశాంత్, శంకర్, గోపాల్, అనిల్, నరేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-దుబ్బాక

శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరు సైన్సును అధ్యయనం చేస్తూ మూఢ నమ్మకాలకు స్వస్తి పలకాలని దుబ్బాక మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ తెలిపారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ ఉన్నత పాఠశాలలో "ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ అండ్ బయోసైన్స్ ఫోరం" ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంఈఓ ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సరి కొత్త పరిశోధనలతో శాస్త్రీయ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థి ఎస్.దీపక్, గంభీర్ పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి సీహెచ్ విష్ణు లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సాదత్ అలీ, విశిష్ట అతిథి చక్రపాణి ఎంఎస్ఓ , ఉపాధ్యాయులు మల్లారెడ్డి, శంకర్, చంద్రశేఖర్, మల్లేశం, కేవీచారి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆదినారాయణ స్వామి కళ్యాణం


నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండల పరిధిలోని కొడకంచి గ్రామంలో కొనసాగుతున్న శ్రీదేవి భూదేవి సమేత ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ క్రమంలోని ఆదినారాయణ స్వామి భూదేవి శ్రీదేవిలను అలంకరించి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తులు దేవాలయం ఫౌండర్ ట్రస్ట్ బృందం ఆధ్వర్యంలో కన్నుల పండుగగా చేపట్టారు. కొడకంచి గ్రామం మొత్తం ఆధ్యాత్మిక చింతన భక్తి భావనతో ఆదినారాయణ స్వామి కళ్యాణోత్సవంతో పులకించిపోయింది. స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు స్వామివారికి ప్రత్యేక సేవా కార్యక్రమాలు, పూజలు చేస్తూ తమ తమ మొక్కులు తీర్చుకుంటూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ స్వామి ఆలయ హెూండా ట్రస్ట్ ఈ చైర్మన్ అల్లాని రామాజీరావు, మాజీ సర్పంచ్ శెట్టి శివరాజ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.2.50 కోట్ల నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు

నవతెలంగాణ- జిన్నారం



మండలంలో వివిధ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.2.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు జెడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ శంఖుస్థాపన చేశారు. మండల కేంద్రమైన జిన్నారంతో పాటు ఖాజిపల్లి, దాచారం, నాల్తూరు, మాదారం, కొడకంచి, శివనగర్, రాళ్ళకత్వ, సోలక్పల్లి, ఇమామ్ నగర్, ఊట్ల, మంగంపేట్, జిన్నారం, జంగంపేట్, వావిలాల, లక్ష్మీ గూడెం గ్రామాలలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలను ఉత్సాహభరితంగా ఉత్సాహపరితంగా చేపట్టారు. ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశా నిర్దేశంతో పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సారథ్యంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆసక్తికరంగా కనిపించిన గులాబీ కాంగ్రెస్ శ్రేణులు

జిన్నారం మండలంలో శనివారం రెండు కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఓవైపు కాంగ్రెస్ మరోవైపు గులాబీ శ్రేణులు ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ దమ్మగౌడ్ రవీందర్ గౌడ్, గడ్డపోతారం ఎంపీటీసీ జానాబాయి, ఎంపీటీసీ కోర బోయిన లావణ్య నరేష్, ఎంపీడీవో వై. అరుణ ఎస్ఆర్ఈజీఎస్ అసిస్టెంట్ ఆఫీసర్ రామ్మోహన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్, మాజీ సర్పంచులు సరిత సురేందర్ గౌడ్ గౌడ్, రేఖా కృష్ణ, సుశాంతి నవనీత రెడ్డి, ఆంజనేయులు, ప్రశాంతి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ నేతలు అందూర్ పంతులు సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాధారం రాజు గౌడ్, రాజగోపాల్ రెడ్డి, జయప్రకాశ్, జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, యువజన కాంగ్రెస్ నేతలు కోరబోయిన నరేష్, రాజు, మాజీ ఉపసర్పంచ్ జింకల రవి, రమేష్, కృష్ణారెడ్డి, జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గోకర్ శ్రీధర్ గౌడ్, లింగం, నీలం లత, పలువురు మాజీ వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

ప్రేమ శాంతిని చూపిన ఏసుక్రీస్తు

- మాజీ ఎంపీ సురేష్ షెట్కర్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



తహసీల్దార్ గ్రౌండ్‌లో నిర్వహించిన దహించు అగ్ని ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డా థామస్ పాస్టర్ ఆధ్వర్యంలో సువార్త మహోత్సవాల కార్యక్రమం ఈ నెల 13 నుండి 16 వరకు నిర్వహించారు. ఈ మహోత్సవాలకు మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాకేష్ కుమార్ షెట్కర్ ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ థామస్ పాస్టర్ సువార్త సభలు నారాయణఖేడ్‌లో నిర్వహించడం అభినందనీయమన్నారు. యేసు ప్రభువు లోకానికి శాంతి, ప్రేమ, రక్షణకు కర్తగా ఉన్నారన్నారు. ఇప్పుడున్న సమాజంలో శాంతి, ప్రేమ, రక్షణ లాంటివి ఏవిలేవని అలాంటి సమాజం మనం నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు పాస్టర్ గిన్నిస్ రికార్డ్ ఆరాధికులు జయశీలన్, క్రైస్తవ సంఘ పెద్దలు దేవదానం, మనోహర్, నాథన్ డానీ, కన్వీనర్ కల్సావెల్లి, క్రైస్తవ సోదరులు పాస్టర్లు ప్రజలు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధ చదువు...ఉత్తమ ఫలితాలకు మెట్టు

- ఇంటర్, పదో తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం
- ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్...
- మార్చి 18 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు
- పరీక్షల నిర్వహణకు మూడు జిల్లాల్లో ఏర్పాట్లు
- వంద శాతం ఉత్తీర్ణత కోసం కృషి: డీఈఓ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రణాళిక బద్ధంగా చదువడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశముంది. ఆ దిశగా విద్యార్థులు తమ చదువుల్ని కొనసాగించేందుకు విద్యా శాఖ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది. పాఠశాల ప్రారంభం నుంచీ వార్షిక పరీక్షల వరకు ప్రత్యేక విద్యా క్యాలెండర్‌ను రూపొందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది కూడా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉమ్మడి మెదక్ జిల్లాల విద్యా శాఖ కృషి చేసింది. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక, మార్చి 18 నుంచి నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లా	సిద్దిపేట	సంగారెడ్డి	మెదక్
ఇంటర్ విద్యార్థులు	20949	30000	13173
పదో తరగతి	14099	22000	10300
మొత్తం	35048	52000	23473

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో మూడు జిల్లాల నుంచి వేలాది మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. సంగారెడ్డి జిల్లాలో పదో తరగతి విద్యార్థులు, 22000 మంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు 30000 మంది వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. సిద్దిపేట జిల్లాలో పదో తరగతి విద్యార్థులు 14099 మంది, ఇంటర్ విద్యార్థులు 20949 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఇంటర్‌లో 9831 మంది ప్రథమ సంవత్సరం, 11118 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు. మెదక్ జిల్లాలో పదో తరగతి విద్యార్థులు 10300 మంది, 13173 మంది ఇంటర్ విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయనున్నారు. ఇంటర్ విద్యార్థుల్లో ప్రథమ సంవత్సరం 6507 మంది,



6666 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

ఇంటర్, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు మూడు జిల్లాల విద్యా శాఖలు ప్రత్యేకంగా కృషి చే స్తున్నాయి. గతేడాది సాధించిన ఇంటర్, పదో తరగతి ఫలితాల కంటే మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సకాలంలో సెలబస్ పూర్తయ్యేలా చూశారు. అదనపు సమయంలో ప్రత్యేక క్లాస్‌లు నిర్వహించారు. పరీక్షల కోసం విద్యార్థుల్ని సన్నద్ధం చేసేందుకు, పరీక్షలంటే భయం లేకుండా ఉండేందుకు సబ్జెక్ట్ టీచర్ల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించారు. పాఠ్యపుస్తకాలను చదవడం, నోట్స్ రాసుకోవడం, ప్రాక్టీస్ చేయడం ద్వారా పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు వీలుంది. ఆ దిశగా ఇంటర్, పదో తరగతి విద్యార్థులు ప్రిపేర్ అవుతున్నారు. మూడు జిల్లాల్లోని ప్రభుత్వ గురుకులాలు, మోడల్ స్కూల్స్, కస్తుర్బా స్కూల్స్, ప్రభుత్వ స్కూల్స్‌తో పాటు ప్రభుత్వ, గురుకుల కళాశాలల్లో చదువుతున్న వేలాది మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేశారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ వంటి గ్రూపులకు చెందిన విద్యార్థులతో పాటు వొకేషనల్ విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించేలా ఇంటర్మీడియట్ అధికారులు కృషి చేస్తున్నారు. ప్రయివేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు సాధించేందుకు ప్రణాళికాబద్ధ కృషి చేస్తున్నారు. పరీక్షల సమయం సమీపిస్తున్నందున విద్యార్థులు ఆందోళన చెందకుండా ప్లానింగ్ ప్రకారం ప్రిపేర్ కావాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు

ఇంటర్, పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ కోసం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యా శాఖ అధికారులు ఏర్పాట్లపై శిక్షణా కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 28 నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 29 ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష మొదలవుతుంది. మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. అదే విధంగా మార్చి 18వ తేదీ నుంచి పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ముందుగా జరిగే ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. మెదక్ జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలను గుర్తించారు. సిద్దిపేట జిల్లాలో 44 పరీక్షా కేంద్రాలు, సంగారెడ్డి జిల్లాలో 60 కేంద్రాలను గుర్తించారు. పరీక్షల నిర్వహణలో డ్యూటీ చేసేందుకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించారు. రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, కస్టోడియన్స్ ఇప్పటికే సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాల గుర్తింపు, విద్యార్థులకు హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్షా పత్రాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యార్థులకు సదుపాయాల కల్పన వంటి అంశాలపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్లు సమీక్షించి ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. జీరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్లను మూసి వేయాల్సి ఉన్నందున వాటిని ఇప్పటికే గుర్తించి నోటీసులు ఇచ్చారు. ఎండల తీవ్రత ఉండనున్నందున విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేకంగా బస్సుల్ని నడిపేలా ఆర్టీసీ అధికారులకు కలెక్టర్లు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, ప్యాన్స్, మంచినీటి వసతి ఉండేలా చూస్తున్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి

వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి



పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేశాం. ఈ విద్యా సంవత్సరంలో విద్యా క్యాలెండర్ ప్రకారం పాఠ్యాంశాల బోధన జరిగింది. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. సబ్జెక్ట్ ఉపాధ్యాయుల శ్రద్ధ తీసుకుంటున్నారు. పరీక్షల నిర్వహణ పారదర్శకంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రూ.80 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు

- అందోలు పెద్ద చెరువు మెయిన్ ట్యాంక్ బండ్‌గా మారుస్తా
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట నుంచి అజ్జమర్రి వరకు బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.80 కోట్లు మంజూరు అయ్యాయని, దీంతో జోగిపేటకు వ్యాపార లావాదేవీలకు అనుసంధానంగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అందోల్ పెద్ద చెరువును ఆయన పరిశీలించారు. అందోలులో 12 ఎకరాలలో 150 పడకల ఆసుపత్రి, 60 సీట్లతో నర్సింగ్ కాలేజ్ చేపడుతున్నామని తెలిపారు. సంగుపేట్ చౌరస్తా నుంచి అన్నసాగర్ వరకు రోడ్డు వెడల్పు చేసి డివైడర్, లైటింగ్ పనులు చేపడతామన్నారు. విద్య సంస్థలకు ప్రహరీ గోడలను మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. క్లాక్ టవర్ నుంచి ఎర్రారం వరకు రోడ్డు పనులు కూడా త్వరలో చేపడతామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల కోసం ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందోల్ చెరువుపై బోటింగ్ ఏర్పాటు చేసి, మినీ ట్యాంక్ బండ్ కాకుండా మెయిన్ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఆర్డిఓ పాండు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, రంగ సురేష్, డాకురి శంకర్, హరికృష్ణ గౌడ్, కోరబోయిన నాగరాజు, చందర్, దుర్గేష్, మాజీ ఎంపీటీసీ డీజీ. వెంకటేశం, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్ పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు తోడ్పాటును అందించాలి

- సీయస్ఆర్ నిధులపై మంత్రి రాజనర్సింహ సమిక్ష

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



సమాజ అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు తోడ్పాటును అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి సీఎస్ఆర్ నిధుల సేకరణ పై అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా అభివృద్ధికి సీఎస్ ఆర్ నిధులను సేకరించాలని సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లా అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులు వినియోగించేలా చూడాలన్నారు. సీఎస్ఆర్ నిధులను విద్యా, వైద్య సదుపాయాల కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా హాస్టల్స్ ,ఆసుపత్రులు, అదనపు తరగతి గదులు, విద్యాసంస్థలు ఆస్పత్రులలో కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కోసం వినియోగించేలా చూడాలన్నారు. జిల్లాలోని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు సీఎస్ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులు, ఇప్పటి వరకు ఇచ్చినవి, ఇంకా ఇవ్వాల్సిన బకాయలపై దృష్టి సారించాలన్నారు. ఆయా నిధులతో గుర్తించిన పనులను చేయాలని లేదా జిల్లా యంత్రాంగం చేసేలా సహకరించేలా పరిశ్రమల యాజమాన్యాలకు సూచించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా పరిశ్రమ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చేలా క్లస్టర్ ఇన్చార్జీ అధికారులు చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, , అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ జీఎం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శాఖల అధికారులు, సిపిఓ, వివిధ పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు.


ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ లో శనివారం బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి అద్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదినం సందర్భంగా రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,ఎంపీటీసీ ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ తో కలసి కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మర్కుక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య,నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు,మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, వంటిమామిడి మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్,అత్మకమిటి మాజీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య,మొర్సు కరుణాకర్ రెడ్డి,సాయిని మహేష్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు తడిసిన అజయ్ రెడ్డి, నాయకులు, పుట్ట నర్సింలు,మాదరి బాలనర్సయ్య,పత్తి అంజనేయులు, సుదాకర్ రెడ్డి,పాములపర్తి కరుణాకర్, పాతూరు మల్లేశం,మహేష్ యాదవ్, సంతోష్ యాదవ్,సతీష్ గౌడ్,ప్రవీణ్,ర్యాకం స్వామి, బి.మల్లేశం,సాయి కుమార్ గౌడ్,అంజిరెడ్డి, బాను, తదితరులున్నారు.

విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు



నవతెలంగాణ-పటాన్‌చెరు: గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లోని అకౌంటింగ్ విభాగం ఆధ్వర్యంలో 'పర్యావరణ, సామాజిక, పాలనలో సమకాలీన సమస్యలు' (ఈఎస్జీ) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. దేశం నలుమూలల నుంచి దాదాపు 154 ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సులో 58 మంది పత్ర సమర్పణ చేశారు. ఈ రెండు రోజుల సదస్సులో నిపుణులు, మేధావులు, ప్రభుత్వ విధానాలు, నిబంధనలు, కార్పొరేట్ పద్ధతులు, పెట్టుబడి వ్యూహాలు, వాటాదారుల అభిప్రాయాలతో సహా ఈఎస్జీకి సంబంధించిన విస్తృత శ్రేణి అంశాలను చర్చించారు. సమావేశంలో ముఖ్య వక్తలు, ప్యానెలిస్టులు ఈఎస్జీ పద్ధతులను అమలు చేయడంలో సవాళ్లు, అవకాశాలను, ఈఎస్జీలో సాంకేతికత పాత్ర, విధానాలు, నిబంధనలలో అభివృద్ధి చెందుతున్న ధోరణులను ప్రస్తావించారు. వ్యాపార స్థిరత్వం కోసం ఈఎస్జీ అమలులో వాటాదారుల అభిప్రాయాలు, ఆందోళనలను అర్థం చేసుకోవడంలో ప్యానెల్ చర్చలు, పత్ర సమర్పణలు లోతైన అవగాహనను కల్పించాయి. ఆయా ప్లీనరీ సెషన్లు, పత్ర సమర్పణలకు ప్రముఖ సంస్థల నుంచి వచ్చిన నిపుణులు అధ్యక్షత వహించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా ముగింపు ఉత్సవంలో సదస్సు విజయవంతం కావడం పట్ల హర్షం వెలిబుచ్చారు. అందుకు సహకరించిన ప్రతినిధులు, చేయూతనిచ్చిన స్పాన్సర్లు ఐఎస్ఓసీ, నాబార్డులకు కృతజ్ఞతలు తెలిపారు. సదస్సు నిర్వాహకుడు డాక్టర్ గుత్తి ఆర్.కె.ప్రసాద్ వందన సమర్పణతో ఈ రెండు రోజుల సదస్సు ముగిసింది. పలువురు ప్రతినిధులు సదస్సు నిర్వహణ తీరు, గీతం ఆతిథ్యాలను ప్రశంసించారు.

నవతెలంగాణ పుస్తక ప్రదర్శనకు పుస్తక ప్రియుల అపూర్వ ఆదరణ

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- వివిధ సామాజిక సంఘాల నాయకులు

నవతెలంగాణ-సంగారెడ్డి





నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్(బుక్ హౌస్) ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని జ్యోతిరావుపూలే, జగ్జీవన్ రామ్ విగ్రహా సెంటర్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనకు పుస్తక ప్రియుల నుంచి అపూర్వ ఆధరణ లభిస్తుంది. ఈ నెల 10న పుస్తక ప్రదర్శనను అప్పటి ఎఎస్పీ పగడాల అశోక్ ప్రారంభించారు. అప్పటి నుంచి పుస్తక ప్రదర్శనను అనేక మంది పుస్తక అభిమానులు, విద్యార్థులు, మేథావులు, వివిద ప్రజా సంఘాల నాయకులు, కవులు, వివిద శాఖల అధికారులు సందర్శిస్తున్నారు. వివిద రకాల సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో తక్కువ ధరలకే లభిస్తుండడంతో చాలా మంది పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. పుస్తకాల పట్ల మక్కువ ఉన్న వ్యక్తులు అధ్యయనం కోసం తీసుకెళ్లడంతో పాటు ఇతరుల చేత చదివించేందుకు గిఫ్టగా కూడా పుస్తకాలను కొనుగోలు చేసి అందజేస్తున్నారు. సైన్స్, చరిత్ర, మహనీయుల జీవిత చరిత్రలు, సమకాలీన రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక ఆంశాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని అనేక మంది కొనుగోలు చేస్తున్నారు. నవతెలంగాణ పుస్తక ప్రదర్శనను సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, జిల్లా అధ్యక్షులు బి .మల్లేశం సందర్శించి పుస్తకాలు కొనుగోలు చేశారు. అదే విధంగా సామాజిక సంఘాల నాయకులు కృష్ణ, ఇమ్మయ్య, వేణు, మోహన్‌తో పాటు పలువురు కవులు, కళాకారులు, విద్యార్థులు, విద్యావేత్తలు, మేథావులు శనివారం పుస్తకాలను కొనుగోలు చేశారని పుస్తక ప్రదర్శన ఇంచార్జి పురుషోత్తం సతీష్ తెలిపారు.

బీసీ కులగణన పట్ల హర్షం

- జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యవర్మ

నవతెలంగాణ-సిద్దిపేట



బీసీ కులగణన చేసేందుకు శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ పీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి రాజు అన్నారు. తీర్మానం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ బలుగు, బలహీన వర్గాల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ, సిద్దిపేట జిల్లా బీసీ సెల్, కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ పక్షాన శనివారం స్థానిక బస్టాండ్‌లో గల జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనభా ధమాషా ప్రకారం తమ వాటాను తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు ధశబ్దాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్రంలో కులగణన చేపట్టడం తీర్మానించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం లోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులను, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించి, వెనుకబడిన తరగతి వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అభివృద్ధి కోసం కులగణన దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రూరల్ మండల అధ్యక్షులు గరిపల్లి వెంకటి, అర్బన్ మండల అధ్యక్షులు ప్రసాద్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమార్,దిలీప్ , నాయకులు కీర్తన ,శశి ,నగేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, నంగునూరు మండల అధ్యక్షుడు పిల్లి మహేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బైరి సాయి చరణ్, నాయకులు మొగిలి రాకేష్, చెక్కిల్ల తరుణ్ గౌడ్, మొగులోజి భానుప్రకాశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-కోహిర్



కోహిర్ మండల పరిధిలోని కోహిర్ చౌరస్తా వద్ద పస్తాపూర్ గ్రామానికి చెందిన మానెమ్మ (50) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. భర్త బ్రహ్మయ్యతో కలిసి అరూర్ నుంచి మోటార్ సైకిల్‌పై జహీరాబాద్ వెళ్తుండగా మార్గ మధ్యలో కవేలి శివారులో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రాక్టర్ ఢీకొట్టడంతో మానెమ్మ అక్కడికక్కడే చనిపోయింది., భర్త ఫిర్యాదు మేరకు ఎస్సై కిష్టయ్య గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు బంటు రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణకు శిక్షణ



నవతెలంగాణ-సంగారెడ్డి: మార్చ్ 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం నియమించబడిన రూట్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్, కస్టోడియన్స్‌లకు శనివారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు, నిర్వహణకు సంబందించిన అంశాలపై చర్చించారు. రూట్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్, కస్టోడియన్స్‌లను ఉద్దేశించి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు ముఖ్యమైన సూచనలు చేశారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్వరాష్ట్రం సాధించిన ఉద్యమకారుడు, సాధించిన తెలంగాణను దేశంలోనే అగ్రభాగాన నిలిపిన పరిపానా దక్షుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ హక్కుల కోసం తెగించి కొట్లాడే పోరాట యోధుడు కేసీఆర్ అని అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉండి, తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆఖంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చింతా సాయినాథ్, సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ నరహరిరెడ్డి, సీనియర్ నాయకులు విజయేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నర్సింలు, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లగౌడ్, ఖాజా ఖాన్, విఠల్, చేర్యాల ప్రభాకర్, మధుసూదన్, ఉస్మాన్ అలీ, పురపాలక కౌన్సిలర్లు బీగరి శ్రీకాంత్, విష్ణు, అశ్విన్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ఫిల్టర్లు, మట్టి దందాపై అర్ధరాత్రి తనిఖీ

నవతెలంగాణ-కంది



మండలంలోని బ్యాథోల్, ఎర్దనూరు గ్రామాల్లో ఇసుక, మట్టి దందా పై శుక్రవారం అర్ధరాత్రి తహశీలార్ విజయా లక్ష్మి, రూరల్ ఎస్ఐ వినయ్ కుమార్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో ఎలాంటి వాహనాలు దొరక లేదు. ఎక్కడ కూడా ఇసుక, మట్టి దందా నడవడటంలేదని వారు అన్నారు.

ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం

నవతెలంగాణ- కంది



మండలంలోని ఎర్దనూరు గ్రామనికి చెందిన సర్వే నెం.338 గల ప్రభుత్వం భూమి 5.16 ఎకరాలు 2009లో ఇళ్ల స్థలాలకు కేటాయించారు. ఇందులో రెండు ఎకరాలు చుట్టు కడీలు వేసి ఫెన్సింగ్ వేశారు. వాటిని గుర్తించి శనివారం జేసీబీతో కడీలను తొలగించిన రెవెన్యు అధికారులు అర్ ఐ రంగయ్య, సర్వే యర్ సంగీత పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్



మాజీ సీఎం కేసీఆర్ 70వ పుట్టిన రోజును శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణను అభివృద్ధి వైపు నడిపిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. నియోజకవర్గంలో మండల కేంద్రాలలో గ్రామాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేశ్వర్, ఖేడ్ జెడ్పీటీసీ రవీందర్ నాయక్, సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నగేష్, ఖేడ్ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సాత్యపాల్ రెడ్డి, కల్హేర్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పర్శురామ్, మునిస్పల్ కౌన్సిలర్ అభిషేక్ శెత్కర్, విఠల్, రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ మారుతి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బసిత్, మనుర్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ రావు, ఖేడ్ నియోజక వర్గ కూర్మ సంఘం అధ్యక్షుడు ప్రభు యాదవ్, ఖెడ్ మండల ఉపాధ్యక్షుడు నర్సింలు, కల్హేర్ మండల పార్టీ యువత అధ్యక్షులు సంతోష్ కుమార్ ముదిరాజ్, నాయకులు ప్రభాకర్, జగదీశ్వర్ చారీ, దత్తు, నవాబ్ పటెల్ పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- రామచంద్రాపురం



రామచంద్రాపురం పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న డైమండ్ పాయింట్ వద్ద శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రామచంద్రాపురం, భారతినగర్ కార్పొరేటర్లు పుష్ప, సింధు హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వీధులలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, ఎఎంసి డైరెక్టర్ ఐలేష్ యాదవ్, బీకు యాదయ్య పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -జహీరాబాద్



మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వరాష్ట్రం సాధించిన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ అధినేత, చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకొని శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రి ఆవరణంలో కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ టీఎస్ఐడీసీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్‌లు రాములు నేత, బండి మోహన్, మోతి రామ్, రంగ అరుణ్, అబ్దుల్లా, జాంగిర్, సీనియర్ నాయకులు శివప్ప, తులసిదాస్ గుప్తా, రాకేష్, బరరు దత్తు, గణేష్, చంద్రయ్య, వెంకట్ గుప్తా, అక్రమ్, జాకీర్, దాస్, మోహిన్, విశ్వనాథ్, బీజీ సందీప్, మహిళ నాయకురాలు బీ. మంజుల, అనుషమ్మ, పద్మ పాల్గొన్నారు.

వట్‌పల్లిలో మాజీ సీఎం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-వట్‌పల్లి: మండల కేంద్రమైన వట్‌పల్లిలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారము కేసీఆర్ 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పదవీ బాధ్యతలు చేపట్టిన సీఐ

నవతెలంగాణ-న్యాల్‌కల్



జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్ ఇక్కడి నుండి ఐజి ఆఫీసుకు బదిలీ అయ్యారు. స్థానంలో శుక్రవారం నూతన సీఐగా జహిరాబాద్ రూరల్ సీఐ కె .నవీన్ కుమార్ చార్జ్ తీసుకొని వీధుల్లో చేరారు. ఐజీ ఆఫీస్ నుంచి బదిలీపై వచ్చారు. మండలంలోని శాంతిభద్రతలకు పర్యవేక్షించేందుకు కృషి చేస్తానన్నారు.

మన ఊరు మన బడి పనుల్లో నాణ్యత డొల్ల

- లక్షల రూపాయల ప్రజాధనం వృధా
- అసంపూర్తి పనులతో తలుపులు ఫిట్టింగ్
- పాఠశాలల్లో చోరీలకు పాల్పడుతున్న దుండగులు
- అసంపూర్తి పనులతో ప్రహరీ గోడలు
- కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం.. పట్టించుకోని అధికారులు





నవతెలంగాణ-ఝరాసంగం

మనఊరు-మనబడి పథకం ప్రభుత్వ పాఠశాల్లో 12 రకాల సదుపాయాల కల్పన కోసం చేపట్టిన పనుల్లో నాణ్యత డొల్ల అని చెప్పాలి. కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను తీర్చిదిద్దాలనే లక్ష్యం మధ్యలోనే నీరుగారింది. అధికారుల అవగాహణ లేమి స్పష్టంగా కనిపిస్తోంది. కాంట్రాక్టర్, అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారించడం వల్ల లక్షల నిధులు వృథా అవుతున్నాయి.

మనఊరు-మనబడి కింద 19 పాఠశాలల ఎంపిక

మండలంలో పది ప్రాథమిక పాఠశాలలు, ఆరు ప్రాథమికోన్నత పాఠశాలలు, మూడు ఉన్నత పాఠశాలలు కలిపి 19 స్కూల్స్‌ను ఎంపిక చేసి మనఊరు మనబడి పథకం కింద పనుల్ని ఎంపిక చేశారు. ఒక్కో పాఠశాలకు రూ.10 నుండి రూ.30 లక్షల వరకు నిధులు కేటాయించారు. ఈ నిధులతో టాయిలెట్స్, కిచెన్, నీటి సౌకర్యం, విద్యుత్ పరికరాలు పాడైపోయిన క్లాస్ రూమ్స్ స్థానంలో కొత్త తరగతి గదులు, ప్రహరీ గోడ, సీలింగ్ వంటి పనులు చేపట్టారు.నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పైపైన మెరుపులు పూసి మమా అనిపించి కాంట్రాక్టర్లు డబ్బులు పోగేసుకున్నారు. మండల పరిధిలోని బర్దిపూర్ ఉన్నత పాఠశాలలో నాల్గో తరగతి గదులకు పాత తలుపులు బాగానే ఉన్నప్పటికీ ప్రభుత్వం నిధులు వెచ్చించిందనే ఉద్దేశంతో సంబంధిత కాంట్రాక్టర్ వాటిని తొలగించి నూతనంగా ఇనుప తలుపులను బిగించారు. కానీ ప్రస్తుతం పాత వాటి కంటే కొత్తవే అధ్వాన్నంగా మారాయి. కనీసం కొత్తగా బిగించిన వాటికి పూర్తి మరమ్మతులు చేయకుండా మధ్యలోనే వదిలేశారు. మరో పక్క నిర్మాణ సమయంలో సరైన క్యూరింగ్ లేక నిర్మించిన కొద్ది రోజులకే బీటలు బారుతున్నాయి. ఇదే అదునుగా బావించిన కొందరు దుండగులు పాఠశాలల్లో చోరీలకు పాల్పడుతున్నారు. ఇదే పాఠశాలలో రెండు రోజుల క్రితం పాఠశాల కార్యాలయ తలుపులకు గొలుసుతో తాళం వేసిన వాటిని తెంచి విలువైన ప్రొజెక్టర్, కంప్యూటర్ మౌస్ వంటి పరికరాలను దొంగిలించారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడను సైతం మధ్యలోనే కాంట్రాక్టర్ నిలిపివేశారు. దీంతో మందు బాబులకు అడ్డాగా మారుతుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

పనులల్లో పర్యవేక్షణ కరువు

నిర్మాణ సమయంలో కనీసం క్యూరింగ్ చేయకపోవడం వలన పగుళ్ల ఏర్పడుతున్నాయి. వాటిని బయటికి కనిపించ కుండా సిమెంటు పూతలు పూసి పైపైన మెరులు అద్దే ప్రయత్నం చేస్తున్నారు. నాసిరకం పనులతో కాంట్రాక్టర్లు చేతులు దులిపేసుకుంటున్నారు. లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్మును జేబులో వేసుకున్నారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. మన ఊరు-మన బడి కింద పనులను అధికారులు క్షేత్రస్థాయిలో సరిగా పరిశీలించటం లేదు. సదరు కాంట్రాక్టర్ల నుంచి అధికారుల వరకు ప్రభుత్వ సొమ్మును దొచుకుంటున్నారనే చర్చ ఉంది. మరోపక్క అధికారుల పర్యవేక్షణ కరువై పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో మనఊరు- మనబడి పథకం కింద జరిగిన అభివృద్ధి పనుల అవినీతిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం

శ్రీనివాస్, మండల విద్యాధికారి

పాఠశాలలో దొంగతనానికి సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం. పోలీసోళ్లు పాఠశాలను పరిశీలించారు. మన ఊరు మన బడి కింద ఎంపికైన పాఠశాల్లో కొంత మేరకు పనులు జరిగాయి. గత సెప్టెంబర్‌లోనే పాఠశాల ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నాను. మన ఊరు మన బడి పనులకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకుంటాం.

ప్రమాదకర సూచిక బోర్డులు కరువు

- ఆలయాలకు వెళ్లే రోడ్డు అధ్వానం
- కొత్త ప్రభుత్వంలో రోడ్లు బాగుపడేనా..?





నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామీణ ప్రాంతాల రోడ్లు పూర్తిగా దెబ్బతిని అధ్వానమయంగా మారాయి. కంకర తేలడంతో నిత్యం ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు, భక్తులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఆ రోడ్డును ప్రయాణమంటేనే వనుకు పుట్టే పరిస్థితి నెలకొంది.

ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం రేజింతల్ సిద్ధి వినాయక ఆలయ రోడ్డు 2 కిలో మీటర్ల మేర కంకర తేలి అధ్వానంగా మారింది. ఆ రోడ్డు వెళ్తే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని తెలియని పరిస్థితి ఉంది. ఆలయాలకు భక్తులు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల నుండి సందర్శకులు, ప్రజలు నిత్యం వేలాది మంది భక్తులు ఆలయాలకు వస్తుంటారు. ఈ రోడ్డు గుండా వెళ్లే గ్రామాల పేర్ల బోర్డులు లేక తికమకపడుతున్నారు. ఆలయం నుంచి ఝరాసంఘం వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. రోడ్డు గుండా బర్దిపూర్ ఆశ్రమం, మల్లన్న గట్టు, పొట్టిపల్లి సిద్దేశ్వర వంటి ఐదు దేవస్థానాలకు భక్తులు వెళ్తుంటారు. ఈ ఆలయాల రోడ్లు కంకర తేలినా పట్టించుకోరా అని భక్తులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భక్తులు, ప్రజలు, రైతులతో నిత్యం రద్దీగా ఉండే రోడ్డు మూల మలుపులతో పొదలు కమ్మేసి సూచిక బోర్డు లేక రాకపోకలకు తప్పని తంటాలు పడాల్సి వచ్చిందని వాహనదారులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రేజింతల్ - ఎలుగోయి గ్రామాల మధ్యలో

రేజింతల్-ఎలుగోయి గ్రామాల మధ్య బ్రిడ్జీ తెగిపోయే ప్రమాదంలోకి మారిందని స్థానిక ప్రజలు, రైతులు చెబుతున్నారు. వర్షాకాలంలో అధిక వర్షాలు పడితే రాకపోకలు నిలిచిపోతున్నాయి. కొత్త బ్రిడ్జ్ ఎప్పుడు నిర్మిస్తారో అని ప్రజలు ఎదురు చూస్తునాష్ట్రరు.

రోడ్డు అధ్వాన్నంగా ఉంది

సిద్ధి వినాయక ఆలయం నుంచి పూర్తి కంకర తేలి రోడ్డు ఎంతో అధ్వాన్నంగా మారింది. ఎన్నో ఏళ్ల క్రితమే రోడ్డు ధ్వంసమైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకునే పరిస్థితిలేదు. నిత్యం ఎన్నో రాష్ట్రాల నుంచి భక్తులు ఆలయాలకు ఇదే రోడ్డులో ప్రయాణిస్తుంటారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వాహన దారులు, ప్రజలు అటు వైపున వెళ్లాలంటే జక్కుతున్నారు. రేజింతల్ ఆలయం నుంచి ఎల్గోయి వరకు రోడ్డు ప్రమాదకరంగా ఉంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోని రోడ్లు కంకర తేలి పాడైపోతున్నాయి.



ప్రభాకర్ చారి, రేజింతల్

విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడానికే వైజ్ఞానిక ప్రదర్శన

- జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్

నవతెలంగాణ- ఐడిఏబొల్లారం



నైపుణ్యాలను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో నర్సరీ, యల్ కేజీ, యు కేజీ విద్యార్థులకు జరిగిన మెట్రిక్ మేళ, వైజ్ఞానిక ప్రదర్శనకు వారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల వారి వారి వయసులకు అనుగుణంగా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఆచరణాత్మకంగా తెలియజేయడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ సహ వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు, వైస్ ప్రిన్సిపాల్ డి. నాగమణి, జ్యోతి, ఉపాధ్యాయులు తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్ష

- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- జోగిపేటలో కేసీఆర్ జన్మ దిన వేడుకలు



నవతెలంగాణ-జోగిపేట: కెసిఆర్ పాలన తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్ష అని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కలకాలం సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆయన నాయకత్వాన్ని మరింత బలపరుచుకోవాలి అన్నారు. ప్రతిపక్ష హెూదాలో ప్రజలకు అండగా నిలబడాల్సిన బాధ్యత మనందరి పై ఉంది అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తూ. అనంతరం మండల పరిధిలోని నాదులాపూర్ గ్రామంలో ఇటీవల మాజీ ఎంపిటిసి బాలమణి తండ్రి హత్యకు గురికావడంతో ఆమెను, ఆమె సోదరుడు అశోకుని పరమశించారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎంపీపీ బాలయ్య, జోగిపేట మున్సి పల్ చైర్మన్ మల్లయ్య, పార్టీ జిల్లా నాయకులు జైపాల్ రెడ్డి, సాయికుమార్, శంకరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్‌ల నారాయణ, డీబీ. నాగభూషణం, ఆయా మండలాల అధ్యక్షులు లక్ష్మీ కాంతరెడ్డి, వీరారెడ్డి, ముద్దా యిపేట విజయ్, సిద్దన్న పాటిల్, మాజీ ఎంపీపీ రామ గౌడ్, పార్టీ నాయకులు చాపల వెంకటేశం, నాగరత్నం గౌడ్, లక్ష్మణ్, రవీంద్రగౌడ్, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, ఉసానాగరాజు, నాయికోటి అశోక్, జిన్నావిజయ్ కుమార్, పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ రూపకర్త కేసీఆర్

- రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి
- కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన కొనసాగించి, బంగారు తెలంగాణగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి అన్నారు. శనివారం మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని అనాథాశ్రమంలో అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపి తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపాడని తెలిపారు. అనంతరం అనాథ పిల్లలతో మాట్లాడుతూ బాగోగులు తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

అగ్ని, ప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన

- ఫైర్ ఆఫీసర్ ప్రశాంత్



నవతెలంగాణ-జహీరాబాద్: ఎండా కాలంలో సంభవించే అగ్నిప్రమాదాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ ప్రశాంత్ అన్నారు. శనివారం పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

హెూటల్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద నూతన హెూటల్ ను డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్ ప్రారంభించడం జరిగింది. రిబ్బన్ కట్ చేసి హెూటల్ యజమాని, పాషా భాయ్, షాదుల్ చిస్తి, మెహబూబ్, హైమద్ హుస్సేన్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ చీఫ్ మెంబర్స్ ,మైనుద్దీన్ క్వారీ సాబ్, తాయారు అలీ మండల అధ్యక్షుడు, అబ్దుల్లా , సుబూర్ సహాబ్, బీసీ సెల్ సాయిలు పాటిల్ , ఎక్స్ జెడ్పిటిసి చందర్ నాయక్ , ఎస్సీ సెల్ సాయిలు, ఎస్టీ సెల్ నెహ్రూ నాయక్, పండరి రెడ్డి ,కొండల్ రెడ్డి , బక్షిరామ్ , ఇర్ఫాన్ నారాయణఖేడ్ సోషల్ మీడియా భూపాల్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలను పరిశీలించిన తహసీల్దార్ బిక్షపతి



నవతెలంగాణ- జిన్నారం

మండల పరిధిలోని కాజిపల్లిలో 181 సర్వే నెంబర్‌లో ఉన్న జర్నలిస్ట్ కాలనీలో ఇళ్ల స్థలాలను శనివారం తహసీల్దార్ బిక్షపతి శనివారం పరిశీలించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పారిశ్రామిక గ్రామీణ వాతావరణ నేపథ్యం ఉన్న జిన్నారం మండలంలో వివిధ ప్రాంతాలను పరిశీలించారు. ప్రజా విజ్ఞప్తులు సమస్యలపై ఆకలింపు చేసుకున్నారు. కాజిపల్లి బొల్లారం ప్రాంతాలను పరిశీలించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అందరూ కట్టుబడాలన్నారు. ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు స్పందిస్తామని తాసిల్దార్ బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బీసీల అభివృద్ధి

- కులగణన చేయడం హర్షణీయం
- మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్



నవతెలంగాణ-మెదక్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన ప్రతి అం శాన్ని పూర్తి చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని మెదక్ మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోనే 3వ రాష్ట్రంగా తెలంగాణలో బిసి కులగణన తీర్మాణాన్ని అసెంబ్లీలో అమోదించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జు ఖర్గె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ప్రకటించిన విధంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. ఇది బిసిలకు రాజకీయంగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం బిసిలకు 10 కోట్లు మాత్రమే చెల్లించి చేతులు దులిపేసుకున్నారని ఎద్దెవా చేశారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం 150 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు ఎంతో ఆనందంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, కౌన్సిలర్లు దాయర లింగం, ఆవారి శేఖర్, బొజ్జ పవన్, మంగ మోహన్ గౌడ్, మ్యాకల రవి, గాడి రమేశ్, సంతోష్, జిలకరి లింగం, కిష్టయ్య, మున్నా, సయ్యద్ మున్న, అశోక్ రెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట:

మండలపరిధిలోని చల్మేడ గ్రామంలోని శ్రీ తిరుమల స్వామి బ్రమ్మోత్సవాలలో భాగంగా శనివారం రెండో రోజు రథోత్సవం నిర్వహించారు. ఈ మేరకు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకుని వెళ్లి రథంలో పెట్టి ఆలయం చుట్టూ తిప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాం రెడ్డి, డైరెక్టర్లు రాం చంద్రం, రమేష్, కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, సంగెపు నారాయణ, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, బొమ్మెన మల్లేశం పాల్గొన్నారు.

రామాయంపేటలో గావ్ చలో బస్తీచలో



నవతెలంగాణ-రామాయంపేట

బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమం రామాయంపేట పట్టణంలోని 9వ వార్డులో శనివారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ, కేంద్ర ప్రభుత్వ పరిపాలన గురించి గ్రామస్తులకు వివరించారు. గత 10 సంవత్సరాల కాలంలో దేశం చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవోను కలిసిన నవీన్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట నూతన ఎంపీడీవోగా నాగేశ్వరరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. శనివారం శివంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా నూతన ఎంపీడీవో నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చెన్నాపూర్ మాజీ సర్పంచ్ మన్నే నర్సింలు, నాయకులు వంజరి నాగభూషణం, జ్ఞానేశ్వర్ గౌడ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు చేగుంట మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశానని, త్వరలోనే ఏ పార్టీలో చేరుతామన్నది తెలియజేస్తానన్నారు.

ఎస్సై పుష్పరాజ్‌ను సన్మానించిన అశోక్ గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నూతన ఎస్సైగా పుష్పరాజ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ శనివారం ఎస్సై పుష్పరాజ్‌ను మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ చారి, చందు తదితరులు ఉన్నారు.

కార్గో సేవలో వస్తున్న సమస్యలు పరిష్కరించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం డిమాండ్

నవతెలంగాణ-మెదక్

టిఎస్ ఆర్టిసి ద్వారా మెదక్ బస్టాండ్‌లో నిర్వహిస్తున్న కార్గో పార్సిల్ సర్వీసుల నిర్వహణలో గతంలో కంటే సమస్యలు బాగా పెరిగాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం తెలిపారు. శనివారం మెదక్ బస్ డిపో వద్ద కార్గో పార్సిల్ నిర్వహణలో వస్తున్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో డీఎంకు వినతి పత్రం అందజేసెందుకు వెళ్తే స్పందించలేదు. దీంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కార్గో పార్సిల్ విషయంలో బుకింగ్ చేసిన వెంటనే కస్టమర్లకు మెసేజ్ రావడం లేదన్నారు. గతంలో బుకింగ్ మెసేజ్ ఎల్ఆర్ నెంబర్ చెప్తే పార్సిల్ ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం మెదక్ డిపోలో ఈ విధంగా మెసేజ్ ఎల్ఆర్ నెంబర్ చూపించిన వినియోగదారులకు పార్సెల్ ఇవ్వడం లేదన్నారు. గతంలో మెదక్ డిపోకు ఆర్టికల్ చేరిన వెంటనే కస్టమర్‌కు ఫోన్ చేసేవారని, ఇప్పుడు సిబ్బంది పార్సల్ మెదక్ డిపోకు వచ్చినప్పటికీ మెదక్ కార్గో నుంచి ప్రస్తుతం ఫోన్ చేయడం లేదన్నారు. కస్టమర్ల నుంచి అధనంగా రిసీవింగ్ చార్జి రూ. 10లను వసూలు చేస్తున్నారన్నారు. అందుకు సంబంధించిన బిల్లు కస్టమర్లకు ఇవ్వడం లేదన్నారు. ప్రారంభంలో ఆర్టీసీ కార్గోపై వినియోదారులు మంచి అభిప్రాయం ఉండేదని, ఇలాంటి సమస్యల వల్ల కార్గో సేవలపై కస్టమర్లకు నమ్మకం పోతుందన్నారు. ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించిన తర్వాతనే ఇలాంటి



సమస్యలు పెరిగాయన్నారు. కావున ఆర్టీసీ కార్గో సేవలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యంత జాగ్రత్తతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యమైతే పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలను ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో 13,173 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 6,507మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 6666 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఇందుకోసం 30 కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, 30 చీఫ్ సూపరింటెండెంట్లు 30 శాఖాధికారులతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, 4 సిట్టింగ్ స్క్వాడ్, 5 కస్టడీయన్స్ టీములు ఏర్పాటు చేశామన్నారు. ప్రశ్న పత్రాల స్టోరేజీకి 14 పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు పోలీస్ శాఖ ప్రశ్న ప్రత్రాల స్టోరేజి, తరలింపులో, పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని డీఈఓ, ఇంటర్మీడియట్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, డీఈఓ రాధాకిషన్,



శశిధర్, అశోక్, పోలీసు, పోస్టల్, ఆర్టిసి విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు, వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు తల్లిదండ్రులు ఇంటి వద్ద తీసుకోవాల్సిన చర్యలు, విద్యార్థుల ప్రిపరేషన్ గురించి సూచనలు చేశారు. విద్యార్థులు మంచిగా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, విద్యార్థులను టీవీ మాధ్యమాలకు ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు సరిగ్గా చదువుతున్నారా లేదా అని పరిశీలించాలన్నారు. నిరంతరం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ తహశీల్దార్ నారాయణ, మండల విద్యాధికారి నీలకంఠం, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లదండ్రులు, పాల్గొన్నారు.



మట్టి రవాణాకు అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-మెదక్

జిల్లాలో మట్టి రవాణాకు అనుమతి తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. శనివారం మాట్లాడుతూ జిల్లాలో మట్టి అవసరం గల వ్యక్తులు మట్టికి అనుమతి కావాలని జిల్లా మైనింగ్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. జీవో నెంబర్ 48 ఇండస్ట్రీస్ , కామర్స్ శాఖ తేదీ 26-7-2017 ద్వారా ప్రభుత్వం అత్యవసర నిమిత్తం మట్టి, కంకర మొదలగు వాటికి ఉపసంచాలకులు ఘనులు. భూగర్భ శాఖ వారికి రీజన్ల వారీగా అనుమతి ఇవ్వవచ్చని తెలిపారు. దీనికై పట్టా భూమిలో మట్టి ఎత్తు వంపులు సరి చేసుకోవాలన్నారు. మట్టి అనుమతి కావలసిన వ్యక్తులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనికై పట్టా పాస్ బుక్ ప్రదేశం, పటము ఆధార్ కార్డు, పాన్ కార్డు, సదరు వ్యక్తి ఫోటో ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేసి తగిన రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. తదనంతరం ఉపసంచాలకులు సదరు రీజియన్ వారు ఆ దరఖాస్తులను జిల్లాల వారీగా పంపడం జరుగుతుందన్నారు. ఆపై సదరు జిల్లా అధికారి, సదరు మండల రెవెన్యూ అధికారిని ఎన్ఓసి కోసం అడగటం జరుగుతుందని, వారిచ్చిన ఎన్ఓసి తదనంతరం జిల్లా అధికారి దరఖాస్తు ప్రదేశాన్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పని అంతా ఆన్లైన్‌లోనే జరపాలశ్రీన్ని ఉంటుందన్నారు. సదరు జిల్లా మైనింగ్ అధికారి సిఫారసు మేరకు ఉపసంచాలకులు తాత్కాలిక అనుమతి సదరు దరఖాస్తుదారునికి అనుమతించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని మట్టి అవసరం ఉన్న వ్యక్తులు పట్టాదారులు వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో మట్టి అక్రమ తవ్వకం మరియు రవాణా ఎవరు చేసినా ఊరుకునేది లేదని, అందరూ అనుమతి తీసుకోవాలని తెలియజేశారు.

అభివృద్ధి పనులకు రూ.5.10 కోట్లు మంజూరు

- శంకుస్థాపన చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండల కేంద్రానికి డిగ్రీ కాలేజ్ తప్పకుండా తీసుకువస్తానని లేదంటే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో మాజీ మంత్రి ముత్యంరెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి తప్ప గత పది సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, చేగుంట మండల కేంద్రానికి డిగ్రీ కాలేజీ తీసుకు వస్తానన్నారు. లేకపోతే తాను వచ్చే ఎన్నికలలో పోటీ చేయనని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం రూ 5.10 కోట్లు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. గ్రామాలకు రెండు కోట్ల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ నిధులు తేవడం జరిగిందని, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మూడు కోట్ల పది లక్షల రూపాయలు నిధులు తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధికి కేటాయించడం జరిగిందని, మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో మంత్రి ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులు తప్ప పది సంవత్సరాలలో నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని 2014 సంవత్సరం కంటే ముందు ముత్యంరెడ్డి ఆయంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చి వాటిని పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. మండల ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి మమత, పంచాయతీ కార్యదర్శి రోజ, రాంపూర్ మాజీ సర్పంచ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, రాంపూర్ శ్రీనివాస్, కొమ్ము ఎల్లం, రాజా గౌడ్, జనార్ధన్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, పాల్గొన్నారు.





ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి
- కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలు మానుకోవాలి
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి















నవతెలంగాణ-మెదక్

మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. అనంతరం మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన మాజీ సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల దీవెనలతో కేసీఆర్ నిండు నూరేళ్ళ జీవించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో కక్ష సాధింపు చర్యలతో బీఆర్ఎస్ కార్యకర్తలను, ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఆరు గ్యారంటీలలో 420 హామీలలో ఏ ఒక్కటి సరిగ్గా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పడేలా చేస్తూ తెలంగాణకు వెనుకకు నెట్టుతోందన్నారు. కాంగ్రెస్ పాలన అంతమించే వరకు ఉద్యమం చేపట్టి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజల ఆశీర్వాదం ద్వారా ముందుకు సాగుతామన్నారు. రాబోయే కాలంలో తప్పకుండా బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. ఈ కార్యకమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యం. గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ మెదక్, హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ గౌడ్, మామిళ్ళ ఆంజనేయులు, ఎంపీపీ శేరీ నారాయణరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, బీఆర్ఎస్ నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, కృష్ణ గౌడ్ కిష్టయ్య, చంద్రకళ, సలాం, జుబేర్ అహ్మద్, శేఖర్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణిగా మార్చిన అపర భగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ అని అలాంటి కేసీఆర్ జన్మదినోత్సవాలను రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఘనంగా చేసుకుంటున్నారని రాష్ట్ర మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కూచారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు డి నరేష్ ముదిరాజ్, నాయకులు నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో సీఎంఆర్ ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బారీ కేకును కట్ చేసి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్‌తో కలిసి ప్రతాప్‌రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రాంభించారు. అంతకు ముందు గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే కాదు ప్రపంచంలోనే గొప్ప ప్రాజెక్టు కాళేశ్వరాన్ని కట్టి ఎడారిగా ఉన్న తెలంగాణాను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెల్లాల్సిన బాధ్యత కేసీఆర్‌పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురం రవి ముదిరాజ్, మండల వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, వంగాల రమేష్‌గౌడ్, నాగభూషణం, ఇర్ఫాన్, రాహుల్‌రెడ్డి, నందుగౌడ్, జీఎంఆర్ శ్రీనివాస్, వీరేష్‌గౌడ్, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని ఎస్.బీ.ఐ బ్యాంక్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఎంపిపి సబితా రవీందర్, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత మాజీ సీఎం కేసీఆర్ అని, ప్రత్యేక రాష్ట్రం సాధించి 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహాత్ముడని కొనియాడారు. కెసిఆర్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఎన్నో చేసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ ఏఎంసి చైర్మన్ తౌర్యా నాయక్ సతీమణి శాంతమ్మకు రెండు లక్షల పార్టీ సభ్యత్వ భీమా చెక్కును ఎంపీపీ సబిత, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శంకర్ గౌడ్, కాలేరు యోగి, అంచనూరి రాజేష్, పీఏసీఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్, పెద్ద తాండా పార్టీ అధ్యక్షుడు భాషా నాయక్, వల్లూరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి వహీద్, సీనియర్ నాయకులు శ్రీపతి రావు, ఎండీ ఫరీద్, యేమికే రాజు, సి.హెచ్ ప్రభాకర్, ఎండీ ముజీబ్, వేణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

నవ తెలంగాణ- రామాయంపేట

కేసీఆర్ జన్మదిన వేడుకలు రామాయంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై సంబరాలు నిర్వహించారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఉమ్మడి మాసాయిపట్ వెల్దుర్తి మండలాల బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి మండలాల అధ్యక్షులు పంచభూపాల్ రెడ్డి జడటిసి రమేష్ గౌడ్ ఎంపీటీసీ మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో, మాసాయిపేటలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శివంపేట ఎంపీపీ హరికృష్ణ పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో మరిన్ని జన్మదినాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదండ కృష్ణ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, గ్యాస్ శ్రీనివాస్ రెడ్డి సాకారం శ్రీనివాస్ గౌడ్, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ రమేష్ చందర్ శివ గౌడ్, నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసిన స్ఫూర్తి ప్రదాత మాజీ సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని కోరుకున్నట్లు వారు తెలిపారు. కేసీఆర్ ఎంతో కష్టపడి నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకుల విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ సిద్ధరాములు, వై వెంకటేశం, సంపత్, రంజిత్ గౌడ్, రెడ్డి శెట్టి రవీందర్, వెంకట్ స్వామి గౌడ్, పప్పుల కిష్టారెడ్డి, అబ్దుల్ అజీజ్, బాల్రెడ్డి, బాపురెడ్డి, మావురం రాజు, వెంకటస్వామి, లచ్చపేట రాములు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్పగారి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు చంద్ర గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోగచంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి నాగేష్, కమ్మరి కృపాచారి ,అంజనేయులు గౌడ్, సాగర్, సూరారం నరసింహులు, నాగరాజుగౌడ్, శ్రవణ్ కుమార్, బాలరాజు, విజయ్ ,శివ రాజు, సైఫ్ అలీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబ్బుబిళ్ల మీద కేసీఆర్ బొమ్మ

నవతెలంగాణ -గజ్వేల్

మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా శనివారం వారి చిత్రాన్ని సబ్బు బిళ్ల మీద అద్భుతంగా చిత్రించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్యకారకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గత 10సంవత్సరాల నుండి 10రకాలుగా కేసీఆర్ భారీ చిత్రాలను చిత్రించానని తెలిపారు.



అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఎస్ఐ అపూర్వ రెడ్డి

నవతెలంగాణ- సిద్ధిపేటరురల్



అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఎస్సై అపూర్వ రెడ్డి సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు స్టేజి వద్ద సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా తెర్లమద్ది నుండి సిద్దిపేటకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను నమ్మదగిన సమాచారం రావడంతో ఎస్ ఐ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి ఒక ట్రాక్టర్‌ను శనివారం ఉదయం మరో ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్‌ను అక్రమ రవాణా చేసినా పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా కలిగి ఉన్నా చర్యలు తీసుకుంటామన్నారు.

వంటేరు ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- రక్తదాన శిబిరాలు..అన్నదాన కార్యక్రమాలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, పాల పంపిణీ





నవతెలంగాణ-గజ్వేల్

మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలో నల్లవాగు హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేకమైన పూజలు చేశారు. కేసీఆర్‌కు యురారోగ్యాలు ప్రసాదించాలని రాష్ట్రానికి మరిన్ని సేవలను అందించేందుకు ఆ భగవంతుని కృప ఆశీస్సులు ఎల్లవేళలా కేసీఆర్ పై ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్‌రెడ్డి , తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేసీఆర్ జన్మదిన సందర్భంగా గజ్వేల్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. అదే విధంగా గజ్వేల్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించేందుకు భగవంతుని కృప ఆశీస్సులు కేసీఆర్‌పై ఉండాలని భగవంతునితో ప్రార్థించారు. కేసీఆర్ జన్మదినం ఒక పండగ వాతావరణంలో జరుపుకుంటున్నారన్నారు, స్వయం పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని చాటిచెప్పి అరవై ఏళ్ల స్వరాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన తెలంగాణ తల్లి ముద్దు బిడ్డ కేసీఆర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం పచ్చని పాడిపంటలతో సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే ముందు వరుసలో ఉంచిన ఘనత కేసీఆర్ దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అవినీతి లేకుండా గడపగడప అందించిన ఘనత కేసిఆర్ దే దక్కిందన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ అనే పదమే లేదన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యంగా సాగునీటి, తాగునీటి రంగంలో ముందు వరుసలో ఉంచారన్నారు. కాళేశ్వరం కొండపోచమ్మ సాగర్ , మల్లన్న సాగర్ లాంటి ఎన్నో రిజర్వాయర్లు నిర్మించి మండుటెండల్లో సైతం రైతులకు సాగునీరు అందించారన్నారు. ఎడారిగా ఉన్న తెలంగాణను పచ్చని పొలాలుగా మార్చింది కేసీఆర్ మాత్రమేనన్నారు. రైతుల జీవన ప్రమాణం కేసీఆర్ హయాంలో ఆర్థికంగా బలపడిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలలో కేసీఆర్ అభివృద్ధి చేశారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణం చేసి హల్దీవాగులను కూడావెళ్లి వాగులను జీవనదులగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. నియోజకవర్గంలో అగ్రికల్చర్ కళాశాల, ఫారెస్ట్ కళాశాల, కేజీ నుండి పీజీ వరకు విద్యార్థులకు అనిష్ట విభాగంలో ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దారన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అర్బన్ పార్క్ పరిపాలన సౌలభ్యం కోసం ఐఓసీ బిల్డింగ్, మహతి ఆడిటోరియం, మున్సిపల్ కార్యాలయాలు, కుల సంఘాల భవనాలు, నూతన గ్రామపంచాయతీలు ఎటుచూసిన డబుల్ రోడ్లు, గ్రామాలలో సీసీ రోడ్లు, డంపింగ్ యార్డుల నిర్మాణం, పల్లె, పట్టణ ప్రకృతి వనాలు లాంటి అభివృద్ధి కార్యక్రమాల చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధసు శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ పంగ మల్లేశం, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సీ రాజమౌళి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, డిసిసిబి డైరెక్టర్ జేజేల వెంకటేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్,ఖాజా విరాసత్ అలి ఉన్నారు.



మాజీ సీఎంను కలిసిన ఎంపీటీసీ బెదురు తిరుపతి

నవతెలంగాణ -నంగునూరు



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదినం పురస్కరించుకొని సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కలిశానని చెప్పారు. గ్రామ, మండల విశేషాలు తెలియజేశానని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయానికి రేవంత్ రెడ్డి ఫోటో బహుకరణ

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్



మండల పరిధిలోని పెద్ద లింగారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోదాది రమేష్ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు మాసాలకు ప్రజలకు ఉచిత బస్సు ప్రయాణం, పంటలకు సాగునీరు, ఆరోగ్య భీమా, సంక్షేమ పథకాలు అందుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమా పథకాలతో ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి , గడ్డం రాజిరెడ్డి, బక్కరి రాజిరెడ్డి, గుర్రం శ్రవణ్ రెడ్డి, మోకిల్ల బాలకిషన్ రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

నవ తెలంగాణ - సిద్దిపేట



వాసవి వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో జూలూరి రాణి జగదీష్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి ఆర్థిక సహాయంతోమఅభయ జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, డ్రాయింగ్ బుక్స్, లాంగ్ నోట్ బుక్స్, కట్ పేపర్స్, ఆరంజ్ పండ్లు అందజేసినట్లు క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండూరి మాధవి, కోశాధికారి చింత రజని, మర్యాల వీరేశం, ఉపాధ్యాయుడు జోజి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-తొగుట



బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల ఎల్లవ్వ భర్త మైసయ్య కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించి రూ. 2 వేలు ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, గ్రామ నాయకులు బండారు స్వామి గౌడ్, ఈదుగళ్ల పర్శరాములు, చంద్రం, లక్ష్మన్, నరేష్, స్వామి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

పక్క రాష్ట్రాలకు పత్తిని తరలిస్తున్న వ్యాపారులు



నవతెలంగాణ-గజ్వేల్

రైతుల నుంచి పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేసిన వ్యాపారులు పత్తిని పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. పత్తికి భారీగా డిమాండ్ ఉండడంతో రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్కడ తరలిస్తున్నారు. మార్కెట్లో క్వింటాలు పత్తి ధర రూ. 7300 పలకడంతో రైతులు సంతోషించారు. రానున్న రోజుల్లో మరింత ధర పెరుగుతుందని ఆశించిన రైతులకు ప్రస్తుతం నిరాశే మిగిలింది. ప్రస్తుతం రూ.6700 పలుకుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి ధర తగ్గడానికి అంతర్జాతీయ ప్రభావం అని వ్యాపారులు చెబుతున్నారు. గిట్టుబాటు ధర దక్కక రైతులకు నిరాశే మిగలగా వ్యాపారులకు మాత్రం లాభాలు గడిస్తున్నారు. ఇక్కడ తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు పక్క రాష్ట్రాల్లో ఎక్కువ ధరకు విక్రయించి లాభాలు పొందుతున్నారు. జిల్లాలో పత్తికి మద్దతు ధర చెల్లించేందుకు ప్రభుత్వం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ త్వరగా నగదు చేతికి రాదని, కొందరికి ఆన్‌లైన్ ఇబ్బందులెదురవ్వడంతో కౌలు రైతులు ప్రైవేటు వ్యాపారులకే విక్రయిస్తున్నారు. ఇది వ్యాపారులకు ఆసరాగా మారుతోంది. ప్రభుత్వం క్వింటాలుకు రూ.7020 మద్దతు ధర ప్రకటించినప్పటికీ బహిరంగ మార్కెట్‌లో ధర దక్కటం లేదు. ఇక్కడ రైతుల వద్ద కొనుగోలు చేస్తున్న మధ్యవర్తులు గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు తరలించి లాభాలు పొందుతున్నారు. జిల్లా నుంచి రోజుకు దాదాపు 10 లారీల వరకు రవాణా అవుతున్నట్లు అంచనా. వానాకాలం సీజన్లో ఏటా గజ్వేల్ ప్రాంతం నుంచే 1.08 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. ఎక్కువగా గజ్వేల్‌తో పాటు చిన్నకోడూరు తొగుట, కొండపాక, దౌలాబాద్, బెజ్జంకి, హుస్నాబాద్, చేర్యాల తదితర మండలాల పరిధిలో వేలాది మంది పత్తి సాగు చేశారు. సీజన్ మొదట్లో మురిపించిన ధర మరింత పెరుగుతుందని చాలా మంది రైతులు పత్తిని ఇళ్లలోనే నిల్వ చేసుకున్నారు. వారి అంచనాలను తలకిందులు చేస్తూ మార్కెట్లో ధర రోజుకింత పడిపోతూ వస్తోంది.

సరకు ఎక్కువగా తరలిపోతోంది

ఈ సారి సీజన్ మొదలైనప్పటి నుంచే పత్తిని తరలిస్తుండటం విశేషం. ప్రస్తుతం జిల్లాలో క్వింటాలు పత్తి ధర కనిష్ఠంగా రూ.6500, గరిష్ఠంగా రూ.6700 పలుకుతోంది. ఈ ధరకు రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న మధ్యవర్తులు లారీల్లో పొరుగు రాష్ట్రా లకు తరలిస్తున్నారు. రవాణాతో కలిపి ప్రస్తుతం గుజరాత్ మార్కెట్లో క్వింటాలు పత్తికి రూ.8000 వరకు పలుకుతుందని వ్యాపారులు చెబుతున్నారు. ఒక్కో లారీలో 120 క్వింటాళ్ల వరకు పత్తిని తరలిస్తున్నారు. లారీ కిరాయి, ఇతర ఖర్చులు పోనూ రూ. 80 వేల వరకు లాభం వస్తోంది. పక్క రాష్ట్రాల్లో పాడి పరిశ్రమ వద్ధిలో ఉండటం, పశువులకు పెట్టే దాణాలో వినియోగించే పత్తి పిండికి డిమాండు ఉండటంతో ఎక్కువగా కొనుగోళ్లు జరుగుతుంటాయని వ్యాపారులు చెబుతున్నారు. పింజ పొడువు అధికంగా ఉండే తెలంగాణ పత్తిని, అక్కడి పత్తితో కలిసి ప్రాసెసింగ్ చేస్తూ ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

గుట్టుగా పత్తిని తరలిస్తున్న వ్యాపారులు

వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్న పత్తికి 1 శాతం మార్కెట్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అయితే రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న స్థానిక వ్యాపారులు కొనుగోలుదారుల ద్వారా పొరుగు రాష్ట్రాలకు పత్తిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కో లారీ పత్తికి కనీసం రూ.8 వేలకు రుసుం చెల్లించాలి. రోజుకు జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ. లక్షల్లో రుసుం చెల్లించాల్సి ఉంటుంది. కొన్నింటికే రుసుం చెల్లించి గుట్టుగా పత్తిని రాష్ట్రాన్ని దాటిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



















నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మండల బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు.ఈ సందర్భగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.మండల బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు : మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రధాత కేసీఆర్ నిండు నూరేళ్ళ అష్ట ఐశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు బొల్లు కృష్ణవేణి, చంద్రమౌళి, జీడి కంటి సుదర్శన్, గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, మాజీ ఎంపీటీసీ బూరుగు నర్సింలు, సుర్ణ ఐలయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, మాజీ ఉపసర్పంచ్ నీల బాలకృష్ణ, కర్నే మనోహర్, నాయకులు బోయిని మనోహర్, ఎండి షకిల్, మేక ఉమామహేశ్వర్, మేక శివలింగం, అబు షరీఫ్, మల్లేశం పాల్గొన్నారు

నవ తెలంగాణ -దుబ్బాక : మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను దుబ్బాకలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సొంత క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆస యాదగిరి, బీఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, కొత్త కిషన్ రెడ్డి, గోనెపల్లి సంజీవరెడ్డి, సంఘం ప్రభాకర్, గోనె మధుసూదన్, పడాల నరేష్, హార్డ్ వర్కర్ పండు పలువురున్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినం సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కేసీఆర్ అభిమాన సంఘం అధ్వర్యంలో ఆయుష్య హోమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమాని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలను పండగ వాతావరణంలా జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, ఎంపీటీసీ తుమ్మ ధనలక్ష్మి కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు బాలచంద్రం, వెంకటరెడ్డి, కొమురయ్య, వెంకటయ్య, గీసు మల్లేశం, అవులకాడి పర్శరాం, మునిరాజు, సంగ నవీన్, గ్రామస్థులు తదితరులున్నారు.

నవతెలంగాణ-నంగునూరు : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టిన రోజు సందర్భంగా నంగునూరు మండలంలోని కేసీఆర్ సెంటిమెంట్ దేవాలయమైన కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో మండలానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి స్వీట్లు, పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, సొసైటీ చైర్మెన్ కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, రైతు బంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, తాజా, మాజీ సర్పంచులు ఆరగొండ వెంకటేశం, పినకేశి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ, సొసైటీ డైరెక్టర్లు, రైతు బంధు సమితి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : 33వ వార్డు కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్అబ్దుల్ మొయిజ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పదో తరగతి విద్యార్థునులకు ఎగ్జామ్ కిట్స్‌ను మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు , వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ముస్లింల పక్షపాతి అని, ముస్లింల అభివృద్ధిపై ఎక్కువ శ్రద్ధ చూపే లౌకిక నాయకుడు అని అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు పదవ తరగతి విద్యార్థులకు అనేక రకలైన సదుపాయాలు కల్పించారని, విద్యార్థులు కష్టపడి చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు అరవింద్ రెడ్డి, నాగరాజు రెడ్డి, సాయికుమార్, మహేందర్, తిరుమల్ రెడ్డి, రాజు, కో ఆప్షన్ సయ్యద్, నాయకులు చిప్ప ప్రభాకర్, ముదిగొండ శ్రీనివాస్, రవితేజ, అలీముద్దీన్ సజ్జు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గుమ్మడిదల

మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బీఆర్ఎస్ మండల ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్ గౌడ్‌లతో పాటు పలువురు సీనియర్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నవతెలంగాణ- జిన్నారం

మండల పరిధిలోని మాదారంలో శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, మాదారం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి గొప్ప దార్శనికతతో కూడిన మార్గాన్ని కేసీఆర్ వేశారన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, భోజరెడ్డి నరసింహారెడ్డి, నిఖిల్ బృందం మండలంలోని వివిధ గ్రామాల్లో గులాబీ శ్రేణులు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గణేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ శాసనసభ్యులు, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎర్రవల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షులు, వరదరాజ్ పూర్ తాజా మాజీ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్ కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ అయురారోగ్యాలతో ప్రజాక్షేత్రంలో అనేక విజయాలు పోందాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామంలోని వరదరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను కేసీఆర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ పాలకమండలి సభ్యులు, నాయకులు, తదితరులున్నారు.

నవ తెలంగాణ-మిరుదొడ్డి

పేదల పెన్నిధి మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకు చేసిన సేవలు మరువలేవని ఎంపీపీ గజ్జల సాయిలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగం, సత్యనారాయణ, తుమ్మల బాలరాజు, దుర్గ రెడ్డి, యాదగిరి, కుమార్, మల్లయ్య, చార్వాక కుమార్ బాబు కనకయ్య పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం చేర్యాల పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ అంకుగారి స్వరూప రాణి, నిమ్మ రాజీవ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎం.బాల నరసయ్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, బురగోని తిరుపతి గౌడ్,కందుకూరి సిద్ధి లింగం గుప్త, శివగారి అంజయ్య, మంచాల కొండయ్య, చింతల పరశురాములు, నర్ర ఐలయ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి , మాజీ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు నరేష్ , మండల కో ఆప్షన్ ఎక్బల్, ఆయా గ్రామాల గ్రామకమిటీ అధ్యక్షులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలో మండల స్థాయి సైన్సు పరీక్ష

నవతెలంగాణ-జగదేవపూర్



ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, తెలంగాణ బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. ఈ పోటీలో మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస స్వామి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ శాస్త్రీయ వైఖరిని అవలంబించాలని, హేతుబద్ధంగా ఆలోచించాలన్నారు. విద్యార్థులు కూడా సైన్సును అధ్యయనం చేస్తూ సైన్స్ ప్రచారకులుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన తిమ్మాపూర్ విద్యార్థి దొబ్బెట భార్గవ కృష్ణ, మనోహర్, వట్‌పల్లికి చెందిన కొత్తోజు కీర్తనలు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. సైన్సు ఫోరం ప్రతినిధులు బాలరాజు మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ లేకుండా బ్రతకడం కుదరదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవాణి, చైతన్య, నీలవేణి, రాధాదేవి, అశోక్ ,శివుడు ,రమేష్, విద్యాసాగర్, పోచయ్య, రమేష్, రామచంద్రం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు తోడ్పాటు అందించాలి

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వ పాఠశాలలకు తోడ్పాటునందించటం మన అందరి బాధ్యత అని క్రిషి ఫామ్స్ ఆదినేత చిట్నేని అమర సింహ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయల కొరతను దృష్టిలో ఉంచుకొని నియమించుకున్న విద్యా వాలంటీర్ల వేతనానికి ఆయన స్నేహితులైన ధీరజ్, జయరాజుల సహకారంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా విద్యా వాలంటీర్లకు రూ. 20 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలరాజు, ఎస్ఎంసి చైర్మన్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల ఉపాధ్యాయులు తుమ్మ కుమార్ ,అన్నపూర్ణ , శ్రావణి, తదితరులున్నారు.

వరి పోలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

నవతెలంగాణ-జగదేవపూర్



మండలంలోని తీగుల్, దౌలాపూర్ గ్రామాలలో సాగు చేస్తున్న వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి కే శివప్రసాద్ సందర్శించి రైతులు చేపట్టవలసిన సక్షరక్షణ చర్యల గురించి వివరించారు. ముఖ్యంగా వరి విత్తనాలు ఎన్నుకునేటప్పుడు వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన వరి రకాలనే విత్తుకోవాలని సూచించారు. రైతులు అధిక దిగుబడులు సాధించాలని తపనతో ప్రైవేట్ కంపెనీల విత్తనాలను కొని వాటి గుణగణాలు తెలియకుండానే విత్తుకుంటున్నారన్నారు. తీరా పంట వచ్చే సమయంలో దిగుబడులు రాక నష్టపోవడం జరుగుతుందన్నారు. యాసంగి వరిలో కాండం తొలిచేపురుగు పురుగు ఉధృతి ఎక్కువైందని, రైతులు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పిఎం కిసాన్ 16వ విడత డబ్బులు జమ కావాలంటే తప్పనిసరి రైతులందరూ ఈకేవైసీ, మరియు బ్యాంకు నెంబర్‌కు ఆధార్ లింకు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు, సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులు . రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్‌లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, జిల్లా అధ్యక్షుడు సంగెం మధులు కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్‌లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహం లేక ఎస్సి విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కళాశాల వసతి గృహానికి కావాల్సిన ప్రభుత్వ భవనం సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హుస్నాబాద్‌లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు.

ఇందూర్‌లో డిప్లమా ఫ్రెషర్స్, ఫేర్వెల్ డే

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం డిప్లమా ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో మొదటి సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. విద్యార్థులకు స్పోర్ట్స్‌లో విజేతలకు బహుమతులు అందించారు. అకాడమిక్ టాపర్‌గా వచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్, బహుమతి అందించారు. కళాశాల ప్రిన్సిపల్ విపి రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బెనర్జీ, శాంతిశ్రీ, అస్మా బాబు, ప్రేమ్, సునీత, నరేష్, గోపీనాథ్, మహేష్, పరశురాములు, బొడ్డు రఘు, పిఆర్‌ఓ విద్యార్థులు పాల్గొన్నారు.

పంటలకు కేంద్రం మద్దతు ధరలు ఇవ్వాలి

నవ తెలంగాణ-సిద్దిపేట



పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ డిమాండ్ చేశారు. కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ముస్తాబాద్ చౌరస్తా వద్ద నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మద్దతు పలికిన ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడీ రైతులకు పంట మద్దతు ధర ఇవ్వాలని, రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వమని చెప్పిన నరేంద్రమోడీ రైతులను రోడ్ల మీదకు వచ్చేట్లు చేశారన్నారు. ఇప్పటికైనా మేలుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నరసింహారెడ్డి, మండల నాయకులు, జిల్లా నాయకులు, కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ పూజాల గొప్ప కృష్ణ, అంజిరెడ్డి, మైపాల్ రెడ్డి, పుల్లూరు కనకయ్య, నాయకులు కలిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన తీర్మానం పట్ల హర్షనీయం

నవతెలంగాణ-మిరు దొడ్డి



కుల గణన చేస్తామని అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేయడం హర్షనీయమని మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలరాజు అన్నారు. శనివారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణన చేయకపోవడంతో బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం బీసీలకు ఊరటను ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి వెంటనే కులగణన చేసి, బీసీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బిసి కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయిస్తానని ఇచ్చిన మాటను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. కుల గణనతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందని వెల్లడించారు.

పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం జాలిగామ ఉన్నంత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా అభిషేక్, ప్రధాన ఉపాధ్యాయులుగా రాధిక, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బసవరాజు, ఉపాధ్యాయులుగా భూపాల్ రెడ్డి, వేమారెడ్డి, రాజేందర్, అజహర్, నాగేశ్వర్, నర్సింగరావు, రమా, అర్చన, ఉజ్వల, నరసింహులు, నాగేష్, యాదగిరి, కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన దివంగత ఉపాధ్యాయుడు గడీల బాలకిషన్ జ్ఞాపకార్థం ఆయన కూతుర్లు దుద్దెడ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు తదితర సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోగిపేటను వ్యాపార కేంద్రంగా తయారు చేస్తా

- జోగిపేటలో కుల సంఘాలతో ముఖాముఖి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రాంతాన్ని వ్యాపార కేంద్రంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. శనివారం జోగిపేటలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం, రంగనాథ స్వామి దేవాలయం, వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో వేరువేరుగా ఆయా కుల సంఘాలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. కుల సంఘాలకు సంబంధించిన డిమాండ్‌తో కూడిన వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగిపేటకు ఒక చరిత్ర ఉందని, ప్రథమాంధ్ర మహాసభ, గ్రంథాలయ ఉద్యమం ఇక్కడే పురుడు పోసుకుందన్నారు. సిద్దిపేటకు లేని చరిత్ర జోగిపేటకు ఉందని ఆయన స్పష్టం చేశారు. పూర్వం వ్యాపార కేంద్రంగా ఉన్న జోగిపేట ప్రస్తుతం కకావికలమైందని, మళ్లీ ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసినట్లు ఆయన తెలిపారు. తాను గతంలో క్యాబినెట్ హోదాలో ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చానని గుర్తు చేశారు. సింగూరు జలాలు సేద్యానికి అందించడం జరిగిందన్నారు. మా తండ్రిని ఆదరించారని, రుణం తీర్చుకునే అవకాశం మరోసారి కల్పించారన్నారు. ఆర్డిట పాండు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, రంగ సురేష్, డాకురి శంకర్, హరికృష్ణ గౌడ్, కోరబోయిన నాగరాజు, చందర్, దుర్గేష్, మాజీ ఎంపీటీసీ డీజీ. వెంకటేశం, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్, కోఆప్షన్ సభ్యులు అల్లె శ్రీకాంత్, నాయకులు డాకురి శ్రీనివాస్, చిట్యాల మధు, శ్రీధర్, రాజశేఖర్, చింతకుంట శివ, సతీష్, ప్రదీప్ గౌడ్, శరత్ బాబు పాల్గొన్నారు.

కేటీఆర్ నోరు దగ్గర పెట్టుకో

- నిండు అసెంబ్లీలో అబద్దాలు భావ్యమా..!
- ప్రజా సంఘాలు కాంగ్రెస్ పార్టీ మండిపాటు



నవతెలంగాణ-అక్కన్నపేట

నిండు అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అహంకారపూరిత మాటలతో పాటు గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తిచేసి నీటిని నింపామని అబద్ధాలు చెబుతున్న కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని జాగ్రత్తగా మాట్లాడాలని ప్రజాసంఘాల కాంగ్రెస్, సిపిఐ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా శనివారం గౌరవెల్లి ప్రాజెక్టు వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో నిర్మించ తలపెట్టిన వరద కాలువ పనులను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కి, గౌరవెల్లి ప్రాజెక్టు పేరిట పదేళ్లుగా నామమాత్రంగా పనులు చేశారని అన్నారు. రైతులను ముంచిన మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీ రామారావు బీసీ నాయకుల ఎదుగుదలను చూసి ఓర్వలేక రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కంటే ముందు మొదలుపెట్టిన ప్రాజెక్టులు మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ లాంటి ప్రాజెక్టులను స్వలాభం కోసం మామ అల్లుళ్లు పూర్తి చేసి గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను విస్మరించారని మండిపడ్డారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్ ప్రాంతానికి కలిపితే అభివృద్ధికి నోచుకుంటుందని ఉత్త మాటలు చెప్పిన హరీష్ రావు, హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని డ్రామాలు ఆడుతున్న హరీష్ రావు, కేటీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు వద్దకు వచ్చి పరిశీలించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, అరసం రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి మల్లేశం, తెలంగాణ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి,ప్రజాసంఘాల నాయకులు సంపత్, సిపిఐ సీనియర్ నాయకులు కోయ్యడ కొమురయ్య, పీసీసీ సభ్యులు కేడమ్ లింగమూర్తి,అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపెల్లి ఐలయ్య, యూత్ అధ్యక్షులు పాండ్రాల దాము, గుడాటిపల్లి మాజీ సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంబాబు నాయక్, వెన్న రాజు,మాజీ ఎంపీటీసీ భైరగోని శ్రీనివాస్, బందారపు శ్రీనివాస్, గంపల శ్రీనివాస్, కాశబోయిన రవి, గుగులోత్ రాజు నాయక్, నిర్వాసితులు రాగి శ్రీనివాస్ యాదవ్, శంకర్ రెడ్డి, గిరావేణి స్వామి, బోడిగ రాజయ్య, కలువల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-తొగుట



మండల కేంద్రమైన తొగుట ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యాధికారులుగా బాధ్యతలు నిర్వహించారు. డీఈవోగా బోదాసు కీర్తన, డిప్యూటీ ఈవోగా పిట్ల ప్రణయ్, ఎంఈఓ గా మిట్టపల్లి భరత్, ఎంఎస్ఓగా బర్రెంకల మనోహర్, ప్రధాన ఉపాధ్యాయురాలిగా కె చందన, ఉపాధ్యాయులుగా స్పందన, ఆయేషా, భావన, చరణ్య కే. కీర్తన, మహేశ్వరి, మైథిలి, నిహా రిక, ప్రవళిక, సంధ్య పరిషత్ శ్రీ, అభిలాష్, బి. అజ య్, సిహెచ్. అజయ్, బోడా సాజన్, జి. భరత్, చందు, కౌశిక్, లింగం, నాగరాజు, నితిన్, పవన్, ప్రణయ్, ప్రసాద్, ప్రశాంత్, రాజేష్, సంతు, సంతోష్ కుమార్, సాత్విక్, శివకుమార్, శివానంద్, సైదులు, శివకుమార్, కే.శివకాంత్, ఫిజికల్ డైరెక్టర్లుగా లింగం, షాదుల్లా, జి.భరత్ తదితరులు విధులు నిర్వహించారు.

అవాంఛనీయ సంఘటన జరగకుండా కృషి చేయాలి



నవ తెలంగాణ-మిరు దొడ్డి

గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిరుదొడ్డి ఎస్సై పరశురాం అన్నారు. శనివారం ఎంపీపీ గజ్జల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, బీఆర్ఎస్ నాయకులు ఎస్సై పరశురాంలును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జల సాయిలు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, నరసింహారెడ్డి, సూకూరు లింగం తుమ్మల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని సాధించిన కారణ జన్ముడు కేసీఆర్



నవతెలంగాణ-తొగుట

అనితర సాధ్యమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్ర ప్రజల కల సాకారం చేసిన కారణ జన్ముడు మాజీ సీఎం కేసీఆర్ అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కొనియాడారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా రాంపూర్ మదనానంద శారదా క్షేత్రంలో శనివారం స్పటిక లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించడంతో పాటు నీళ్లు, నిధులు, నియామకాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులు జీవితాంతం తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సుతారి లలిత రమేష్, కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లా రెడ్డి, కుంభాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య మండల యూత్, బీఆర్ఎస్వీ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నంట పరమేశ్వర్ రెడ్డి, నాయకులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మంగ నర్సింహులు, ఎం చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, జంగిడి బిక్షపతి, బోయిని శ్రీనివాస్, వెంకట్ గౌడ్, నరేందర్ గౌడ్, కొమ్ము రాజశేఖర్, డా. శ్రీనివాస్, లక్ష్మణ్, జనార్ధన్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి,, భాస్కర్, నాగరాజు, సంతోష్ రెడ్డి, పరమేశ్వర్, బాలేష్, డీలర్ మల్లేశం, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ-కొండపాక

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో ఘనంగా నిర్వహించారు. లకుడారంలో బీసీ సంగం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కుకునూరు పల్లిలో పోల్కంపల్లి నరేందర్, అమరేందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరపగా దుద్దెడలో బీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో శంభుదేవాలయంలో పూజలు చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ- రాయపోల్

మాజీ సీఎం కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా శనివారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, సీనియర్ నాయకులు బాగిరెడ్డి, మంజూరు, ఆస్పత్రి సూపర్వైజర్ శ్రీనివాస్, సిబ్బంది మంజు, నీరజ, వెంకటేష్, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు మురళి, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ శాసన సభ్యులు, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎర్రవల్లిలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ మండ లాధ్యక్షులు మర్కుక్ కరుణా కర్ రెడ్డి కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్‌కు ఆయు రారోగ్యాలు కలగాలని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.



మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



నవతెలంగాణ-తొగుట

మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసినట్లు మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ కొలిచల్మ స్వామి తెలిపారు. శనివారం ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మపూర్ గ్రామానికి చెందిన యువకులు రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని మాజీ ఎఫ్డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పరిశీలించి,రక్త దానం చేశారని చెప్పా రు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరు లు ఉన్నారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విభీషణ్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

జిల్లా స్థాయిలో పార్టీని బలంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విభీషణ్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకుగాను సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధవ నేని రఘునందన్ రావు, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. తన మీద నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోష కరం అన్నారు. జిల్లా స్థాయిలో పార్టీని సంస్థాగతంగా, బలంగా తీర్చిదిద్దడానికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు.

మోగి పురుగుల నివారణకు చర్యలు

జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

నవతెలంగాణ- గజ్వేల్

జిల్లాలో వరి సాగుపై మోగి పురుగుల దాడి కొనసాగు తుందని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం కోమటిబండ, ప్రజ్ఞాపూర్ గ్రామాల్లో పిలక దశలో ఉన్న వరి పంటలను ఆయన పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. స్థానిక వ్యవసాయ అధికారి బాపునాయక్‌తో కలిసి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లోరాంతర నిలిప్రోలు మందును జీరో త్రీ మిల్లీలీటర్లు నీటిని కలిపి ఎకరాకు 200 లీటర్లను ద్రావ్యాన్ని లేదా ఫోర్ జి కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలను వాడుకోవాలని ఆయన తెలిపారు. హైడ్రోక్లోరిన్ గుళికలు ఎకరాకు 6 కిలోల చొప్పున చల్లుకోవాలని లేదా జీరో ఫైవ్ మిల్లీ మీటర్ల పొడి మందులు వాడుకోవాలని ఆయన సూచించారు. ఎకరాకు మొత్తం 200 లీ. ద్రావ్యాన్ని సుమారుగా 8 నుండి 10 పంపుల పిచికారి చేసుకోవాలన్నారు. వరి పొలంలోని నీటిని పూర్తిగా తీసివేసి పొలాన్ని ఆర పెట్టాలన్నారు. తడి పొడి పద్ధతిలో నీటి తడులు వేసుకోవాలన్నారు. మల్టీకే లేదా స్వర్ణ పాలు 19:19:19 మొదలగు ఎరువుల పోషకాలను పై పాట్టీగా పిచికారి చేసుకోవాలని ఆయన సూచించారు. 15 రోజుల తర్వాత పల్లగా ఎకరాకు 20 కిలోల యూనియన్ వేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమా మెక్టిన్ బెంటోజియోటు 100 గ్రాములు 200 లీటర్ల నీటిని కలిపి ఎకరాకు పది పంపులు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీహరి పాల్గొన్నారు.



19న కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తొగుట

సోమవారం కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేయ నున్నట్లు తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని 55 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులు ఉన్నారని తెలిపారు. చెక్కులను 19వ తేదీన ఉదయం 11 గంటలకు దుబ్బాక పట్టణంలోని కోమటిరెడ్డి వెంక టరెడ్డి ఫంక్షన్ హాల్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేయనున్నారని ఆయన తెలిపారు.

కూడవెల్లి చైర్మన్ ఎన్నికకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-దుబ్బాక

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దుబ్బాక పరిధిలోని అక్బర్‌పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లిలో వెలసిన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇంతకుముందున్న పాలకమండలి గడువు ముగిసినందున కొత్త చైర్మన్, పాలకమండలి ఎన్నిక కోసం దేవాదాయ శాఖ నుంచి నోటిఫికేషన్ వెలువడిందన్నారు. ఆసక్తి ఉన్నవారు 20 రోజుల్లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆలయ ఈవో విశ్వనాథ శర్మ తెలిపారు.

పాఠశాలలో విద్యార్థిని జన్మదినోత్సవం



-పాఠశాల అవసరాలకు రూ.2 వేలు అందజేత

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని బెజ్జంకి శ్రీవర్షిణీ తన జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల సమక్షంలో శనివారం ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శానగొండ శంకరా చారి విద్యార్థిని శ్రీవర్షిణీతో కేక్ కట్ చేయించి స్వీట్స్ పంపిణీ చేయించారు. పాఠశాల అవసరాలకు తన జన్మదినం సందర్భంగా విద్యార్థిని రూ.2 వేల నగదును ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. పాఠశాల అవసరాలకు నగదు అందజేసిన విద్యార్థిని తండ్రి బెజ్జంకి చందుకు బోధన సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా కూరేళ్ల రాజు గౌడ్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన వంగపల్లి, రేబర్తి గ్రామాల ఎంపీటీసీ కూరెళ్ళ రాజు గౌడ్‌ను సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా నియమిం చినట్లు జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కూరెళ్ళ రాజు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ-కొండపాక



కొండపాక గ్రామానికి చెందిన పులిగిల్ల కనకయ్య రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ శనివారం పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్ టాపర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థిని

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం అక్కెనపల్లి మాడల్ స్కూల్ విద్యార్థిని జీల రక్షిత మండల సైన్స్ టాలెంట్ టెస్ట్ టాపర్‌గా నిలించింది. ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరించుకుని ముందస్తుగా పోటీలు నిర్వహించారు. సైన్స్ టాలెంట్ టెస్ట్ కు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ,కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అక్కెనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రథమ స్థానం వహించగా, రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ద్వితీయ సాధించింది.శనివారం మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, ఉపాధ్యాయులు రక్షితకు అభినందనలు తెలిపారు.

బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలి

మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ -గజ్వేల్



బీరప్ప ఉత్సవాలకు వచ్చే యాదవులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ నరసయ్య, కౌన్సిలర్ రజిత గౌడ్, కూరాకుల శ్రీనివాస్‌లతో కలిసి పరిశీలించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి వద్ద ఉన్న బీరప్ప ఆలయాన్ని సందర్శించి అక్కడికి వచ్చే భక్తులకు కావలసిన ఏర్పాట్లను పరిశీలించారు. తాగునీటి సౌకర్యం, వీధిలైట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీరప్ప ఉత్సవాలు ఈనెల 18 నుండి 24 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. కురుమ గొల్లల యాదవుల ఎంతో గొప్పగా నిర్వహించుకునే ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు.

సీసీ, డ్రైనేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఎంపీ నిధులు రూ.5 లక్షల వ్యయం తో చేపట్టే సీసీ, డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం ఆ వార్డు కౌన్సిలర్ చెవిటి లింగం తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి ,కౌన్సిలర్ మంగోలు చంటి,ఆడెపు నరేందర్,మున్సిపల్ మేనేజర్ జయ ప్రభాకర్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చండేశ్వర కళ్యాణానికి వంటేరుకు ఆహ్వానం

నవతెలంగాణ-గజ్వేల్



చండేశ్వర కామరాతి కళ్యాణ కార్యక్రమానికి ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డికి ఆహ్వానం అందించారు. మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి కురుమ సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కురుమ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బబ్బూరి రజిత, కురుమ సంఘం సభ్యులు బీరయ్య, యాదగిరి, చంద్రం, నర్సింలు, లక్ష్మణ్, కిష్టయ్య, స్వామి చారి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా తిరుపతి రావు

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం దర్గపల్లి గ్రామానికి చెందిన పేరాల తిరుపతి రావు బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుగా మరోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.అవకాశం కల్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డికి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావుకు సహకరించిన బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బాధ్యతను నూటికి నూరు శాతం పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని చెప్పారు.

బీజేపీ మండల పార్టీ అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ - సిద్దిపేట

జిల్లాలోని వివిధ మండలాలు, పట్టణాలకు బీజేపీ అధ్యక్షులను నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి శనివారం తెలిపారు. సిద్దిపేట టౌన్ అధ్యక్షుడిగా కోడూరి నరేష్, సిద్దిపేట అర్బన్ అధ్యక్షులుగా కొండపాక వరప్రసాద్, సిద్దిపేట రూరల్ అధ్యక్షుడిగా అన్నసారం సురేష్ గౌడ్, చిన్నకోడూరు మండల అధ్యక్షుడుగా సూరగోని శేఖర్ గౌడ్, నంగునూరు మండల అధ్యక్షుడుగా చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, నారాయణరావుపేట మండల అధ్యక్షుడుగా పొన్నాల బాబు, రాయపోల్ మండల అధ్యక్షుడుగా రాజాగారి రాజు గౌడ్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులుగా సురువుగాని భూపాల్ రెడ్డి, హుస్నాబాద్ టౌన్ అధ్యక్షులుగా దొడ్డి శ్రీనివాస్, అక్కన్నపేట మండల అధ్యక్షులుగా రామంచ మహేందర్ రెడ్డి, హుస్నాబాద్ అధ్యక్షులుగా వెల్దండి రాజేంద్రప్రసాద్ , చేర్యాల టౌన్ అధ్యక్షులుగా మన్నె సత్యవర్ధన్, దూల్మిట్ట మండల అధ్యక్షులుగా రచ్చ సంతోష్ కుమార్‌ను నియమించినట్టు తెలిపారు.

ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

ఇటీవల సిద్దిపేట రూరల్ మండలం ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన గూడ అపూర్వ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు పుల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎంపీ రాజయ్యకు శుభాకాంక్షలు

నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీ రాజయ్యకు మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కలిసి అభినందనలు తెలియజేసి శు భాకాంక్షలు తెలిపారు.

తహశీల్దార్ బిక్షపతికి సన్మానం

నవతెలంగాణ- జిన్నారం



మండల తహసీల్దార్ బిక్షపతిని శనివారం మత్స్య పారిశ్రామిక సంఘం యువ నాయకు రాలు నీలలత ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయ ప్రకాష్, పల్నాటి భాస్కర్ పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడిని సన్మానించిన సర్దార్

నవతెలంగాణ-గజ్వేల్

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన అనిల్ కుమార్ యాదవ్‌ను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఖాన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలు, గణేష్, హాజీం, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

